అంగన్వాడి కేంద్రాలను అకస్మిక తనిఖీ చేసిన పీడీఎస్. సూర్యలక్ష్మి

విశాలాంధ్ర- సబ్బ వరం: మండలంలోని ఇరువాడ, బాట జంగాల పాలెం-1 గ్రామాల్లోని అంగ న్వాడి కేంద్రాలను జి ల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారిని ఎస్. సూ ర్యలక్ష్మి సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సం దర్భంగా ఆమె అంగన్వాడి కేంద్రంలో గల గర్భ వతులతో, బాలింతలతో మరియు 3-6 సంవ త్సరా ల పిల్లలు తల్లులతో సమావేశమై వారికి అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే పోషకాహారం ప్రాముఖ్యత గురించి, పరిశుభ్రత గురించి వివరించారు. పిల్లలు యొక్క బరువుల్ని, ఎత్తులని పరి శీలించి కార్యకర్తకు, పిల్లలు ఎత్తుకొలచే విధానం గురించి వివరించారు. బాటజంగాలపాలెం గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్ర మం లో భాగంగా తల్లులకి పరిశుభ్రత గురించి వివరి స్తూ వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. అలాగే సబ్బవ రం కేజీబీ వీలో నిర్వహించిన కిషోర్ వికాసం సమావేశంలో ఆమె పాల్గొని బాల్య వివాహాలు నిషేధం పై, పరిసరాల పరిశుభ్రత, వృత్తి విద్య కోర్సులపై అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ. వి.లలిత కుమారి, సూపర్వైజర్ డి.అప్పల నంసమ్మ, మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు

అర్హులైన దివ్యాంగులకు అన్యాయం చేయొద్దు

పాత్ర పల వీరు యాదవ్

విశాలాంధ్ర, అనకాపల్లి: సదరం బోగస్ సర్టిఫికెట్ల ఏరివేతలో అర్హులైన దివ్యాంగులకు అన్యాయం చేయొద్దు అని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పాత్రపల్లి వీరు యాదవ్ అధికారులను కోరారు. సంస్థ కార్యాలయంలో శనివారం జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా కింద ఇచ్చే దివ్యాంగుల పెన్షన్ క్యాటగిరిలో అవకతవకలు చోటు చేసుకున్నాయని. బోగస్ సర్టిఫికెట్లతో దివ్యాంగుల పెన్షను పొందుతున్న అనర్హులను ఏరివేసేందుకు సదరం సర్టిఫికెట్ల పునఃపరిశీలనలో. ఇప్పటివరకు ఐదు లక్షల మందికి వెరిఫికేషన్ చేసి అందులో లక్ష మందిని అనర్హులుగా గుర్తించిందని. వీరిలో వేలల్లో అర్హులు ఉండడం చేత, రాష్ట్రం అంతటా దివ్యాంగుల నుంచి తీవ్రమైన వ్యతిరేకత మొదలైందని అన్నారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో దివ్యాంగుల పెన్షన్లు సదరం సర్టిఫికెట్ లో పర్సంటేజ్ తగ్గించి దాని ఆధారంగా పెన్షన్లు నిలిపివేయడం జరుగుతుందని. దివ్యాంగులైన బాధితులు తీవ్రమైన ఆవేదన చెందుతున్నారని. ఈ చర్యలు చట్టపరంగా సరైనవి కాదని, ఇది హక్కుల ఉల్లంఘన మాత్రమే కాకుండా, నేరం అని న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నారని. రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసేబిలిటీ యాక్ట్ 2016, ఆర్.పి.డబ్ల్యు.డి యాక్ట్ 2016 లోని సెక్షన్ 7 ప్రకారం దివ్యాంగులపై వివక్ష చూపరాదని. సెక్షన్ 24 ప్రకారం దివ్యాంగులకు పెన్షన్ సోషల్ సెక్యూరిటీ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతని. పెన్షన్ అనేది కరుణా పూర్వక అనుగ్రహం కాదని, దివ్యాంగులైన ప్రతి పౌరునికి హక్కు అని. దివ్యాంగుల హక్కులను తగ్గించడం, లబ్ధిని ఆపడం చట్ట విరుద్ధమని, గతంలో కోర్టులు స్పష్టం చేశాయని. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 సమానత్వ హక్కు, ఆర్టికల్ 21 జీవన హక్కు, ఆర్టికల్ 41 సోషల్ సెక్యూరిటీ హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని. అన్ని అవయవాలు బాగున్నవారికి రాయితీలు కల్పిస్తూ. అర్హులైన దివ్యంగులపై కొరడా జులిపించడం అన్యాయమని అన్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం , ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పునరాలోచన చేసి, రాష్ట్రంలో ఏ ఒక్క అర్హుడికి అన్యాయం జరగకుండా చూడాలని. లేకుంటే రాష్ట్రంలో దివ్యాంగులు అందరూ ఐకమత్యంగా పోరాటాలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంస్థ కార్యదర్శి మొల్లి చంద్రశేఖర్, సభ్యులు యలమర్తి రవి, మంత్రి శ్రీనివాసరావు, కరణం శివ పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

బి.ఎన్. రోడ్డు మరమ్మతులకు వచ్చే నెల 20 డెడ్‌లైన్

9వ అదనపు జిల్లా కోర్టు సీరియస్

విశాలాంధ్ర - చోడవరం : ఆగష్టు 23, అనకా పల్లి జిల్లా చోడవరం ప్రధాన రహదారి,గోతులుమ యమైన భీమిలి నర్సీపట్నం రోడ్డు (బీఎన్ రోడ్డు) సమస్య పై ప్రతి వాదులపై 9వ జిల్లా అదనపు కోర్టు సీరియస్ అయింది. న్యాయవాదులు, ఆర్క్ స్వచ్ఛంద సంస్థ, ఫోరం ఫర్ బెటర్, వికలాంగుల సంక్షేమం సంఘం తరపున కోర్టులో దాఖలు చేసిన ప్రీ లిటిగేషన్ కేసు (పిఎల్.సి)లో శనివారం జరిగిన రెండవ వాయిదాకు ఆర్ అండ్ బి, కాం ట్రాక్టర్ , సి అండ్ సి అధికారులు చోడవరం లోని తొమ్మిద వ అదనపు జిల్లా జడ్జి హరి నారాయణ ఎదుట హాజరయ్యారు. మొదటి సారిగా కాంట్రాక్టర్, సి అండ్ సి తరపున మూడు జిల్లాల ఇంజినీర్ అధికారి, ఈఈ హాజర య్యారు. ఈ ఏడాది సెప్టెంబర్ 20 లోగా వెంకన్న పాలెం - వడ్డాది రోడ్డు రిపేర్లు పూర్తి చేసి రోడ్డు వెడల్పు చేయ దం జరుతుంది అని, కాంట్రాక్టర్ కోర్టు వారికి తెలియజేశారు. పూర్తిగా అయ్యేటట్లుగా డిపా ర్ట్మెంట్ వారి భాధ్యత కూడా తెలి యజే ఁడం జరిగింది.. కాంట్రాక్టర్ తీసుకున్న 10 రోడ్లులో రెండు రోడ్స్ (వెం కన్న పాలెం నుండి వడ్డాది, వడ్డాది నుండి రావికమతం) వున్నాయి. ఇప్పటికే రావిక మతం - వడ్డాది రోడ్డు పని ప్రా రంభించి కొంత వరకు వెయ్యడం జరిగిం దని తెలిపారు. 10, 15రోజుల్లో పను లు ప్రారంభిస్తాం అని కోర్టు వారికి తెలిపారు.. 20-09- 2025 వరకు పని ప్రోగ్రస్ ను చూడడం జరుగుతుందని, ప్రోగ్రెస్ లేని పక్షంలో రాజ్యాంగ బద్దమైన ప్రజా హక్కుల కోసం, తదుపరి చర్యల నిమిత్తం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడం అడ్వొకేట్స్ పిటిషన్ తరపున లాయర్లు ప్రతి నిధి అడ్వకేట్ డేవిడ్, ప్రజాసంఘాల తరపున ఆర్క్ ప్రసాద్ తెలియజేయడం జరిగింది. జడ్జి హరినారాయణ సెప్టెంబర్ ఈఈ కేసును వాయిదా వేయడం జరిగింది.

వినాయక చవితి మండపాలు ఏర్పాటుకు పోలీస్ అనుమతులు తప్పనిసరి

విశాలాంధ్ర - చోడవరం : ఆగష్టు 23, వినాయక చవితి మండపాలు పోలీస్ అనుమతి లేకుండా ఎటువంటి మండపాలు ఏర్పాటు చేయరాదని చేసిన సీఐ అప్పలరాజు శనివారం మీడియాకు తెలియజేశారు. అనుమతి పొందే విధానం 1. మండపాల అనుమతి తప్పనిసరిగా ఆన్లైన్‌లో గణేష్ ఉత్సవ్. నెట్ వెబ్‌సైట్ ద్వారా పొందాలి. 2. అనుమతి పొందడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. 3. అప్లికేషన్ ప్రకారం పోలీస్ వారు మండప స్థలానికి వెళ్లి తనిఖీ చేసి, నిబంధనల ప్రకారం అన్ని కరెక్ట్‌గా ఉన్నట్లయితే అనుమతి జారీ చేస్తారని తెలియజేశారు. 4. బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేసే మండపాలకు అనుమతులు తప్పనిసరి అన్నారు. మండపాల భద్రతా చర్యలు - మార్గదర్శకాలు - 1. విద్యుత్ పనులు సర్టిఫైడ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్లచే మాత్రమే చేయించాలి. పవర్ లైన్లు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 2. ఓవర్‌లోడ్ కనెక్షన్లు, హాలోజన్ లైట్లు వాడరాదని, మండపాల్లో పేలుడు పదార్థాలు, మత్తు పదార్థాలు, జూదం పూర్తిగా నిషిద్ధమని, డి.జె సిస్టమ్స్ వాడరాదన్నారు. మైకులు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు నిషేధమని తెలిపారు. అగ్నిప్రమాద నివారణకు చర్యలు (నీటి డ్రములు, ఇసుక బస్తాలు, ఫైర్ ఫైటింగ్ సిస్టం) తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ మండపంలో కనీసం 3-4 వాలంటీర్లు 24/7 అందుబాటులో ఉండాలని, వారి వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్‌కి ఇవ్వాలని తెలియజేశారు. రహదారికి మండపాలు అడ్డంకి కాకుండా ఒక వైపు మాత్రమే ఏర్పాటు చేయాలని, వాహనాలు పార్క్ చేయరాదని, సాఫీగా దర్శనాల కోసం వాలం టీర్లు ఉండాల న్నారు. పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ తప్పనిసరని తెలిపారు. బలవంతంగా డొనేషన్లు వసూలు చేయరాదని, ఈ ఏడాది నుండి డ్రోన్స్ ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడుతుందని తెలియజేశారు. విగ్రహాల నిమజ్జనం అధికారికంగా గుర్తించిన ప్రదేశాలలో మాత్రమే జరగాలని, ప్రజలు, నిర్వాహకులు పై మార్గదర్శకాలను కచ్చితంగా పాటించి, వినాయక ఉత్సవాలను శాంతియుతంగా, భద్రంగా జరపాలని విజ్ఞప్తి చేశారు.

వినాయక మండపాలపై అవగాహన కల్పించిన ఎస్సై శ్రీనివాసరావు

బుచ్చయ్యపేట విశాలాంధ్ర: మండలంలో వివిధ గ్రామాలలో వినాయక నవరాత్రులులో మండపాలు ఏర్పాటు చేసి పలు కార్యక్రమాలు నిర్వహించే నేపథ్యంలో వినాయక మండపాలు ఏర్పాటు చేసే కమిటీ వారికీ స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి పంగిడి, పెదపూడి, సీతయ్య పేట తదితర గ్రామాలలో పర్యటించి గ్రామ కమిటీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా వినాయక ప్రతిష్ట తర్వాత మండపాలు ఎన్ని రోజులు ఉంచుతారో స్థానిక పోలీస్ స్టేషన్ కు ముందుగా తెలపాలని ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించ రాదని గుళ్ళు అట ,కోడి పందేలు, పేకాట వంటి నిషేధించబడిన కార్యక్రమాలు చేపట్టకూడదని గ్రామాలలో గొడవలు అల్లర్లు లేకుండా ప్రశాంతంగా వినాయక చవితి జరుపుకోవాలని తెలిపారు.

డీఎస్సీ లో మెరిసిన విద్యా కుసుమాలు

విశాలాంధ్ర ,చోడవరం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టుల్లో హిందీ సబ్జెక్టులో కురచా జ్యోత్న్న అత్యుత్తమ ర్యాంకుల సాధించగా వాడవల్లి సతీష్ ఇంగ్లీష్ సబ్జెక్టులో (స్కూల్ అసిస్టెంట్), కేతవరపు పరమేశ్వరి సోషల్ (స్కూల్ అసిస్టెంట్) విజయం సాధించారు.

జగన్ జపంలో సచివాలయ సిబ్బంది

బుచ్చయ్యపేట విశాలాంధ్ర: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారు సంవత్సర కాలం పూర్తయి పోయినప్పటికీ ఇంకా వైసీపీ ప్రభుత్వమే ఉన్నది అనే భ్రమలో మండలంలోని తురకలపూడి సచివాలయ అధికారుల తీరు చూస్తే స్పష్టం అవుతుంది. కూటమి ప్రభు త్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ కార్యాలయాల పైన రాజకీయ నా యకుల ఫోటోలు గాని గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోలను తొలగించాలని స్పష్టమైన జీవో జారీ అయినప్పటికీ సచివాలయ సిబ్బందికి అవేవీ తమకు పట్టనట్టు అధికారులు విధులు నిర్వహి స్తున్నారు. తురకలపూడి పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ను ఈ విషయంపై వివరణ కోరగా ఉన్నతాధికారుల నుండి తనకు ఏ విధమైన ఆదేశాలు రాలేదని కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయ నాయకులు ఫోటోలకు మాస్కులు వేయడం జరుగుతుందని తెలియజేయడంతో మండల స్థాయిలో పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వ జీవో ల పైన అవగాహన కల్పించి మాజీ ముఖ్యమంత్రి ఫోటోలు తొలగించాలని కోరారు.

శిరిజాంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్

విశాలాంధ్ర చీడికాడ మండలంలోని శిరిజాం గ్రామంలో పంచాయితీ కార్యదర్శి ఏ కృష్ణవేణి ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్ర మంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు అనంతరం గ్రామంలో సిబ్బంది పరిసరాలను శుభ్రపరచారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు మహిళలు, తమ ఇళ్లల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు దోమల నివారణకు తమకు సహకరించాలని కోరారు పరిసరాలు పరిశుభ్రత పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అక్రమ నిర్మాణాలు తొలగించిన రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర- సబ్బవరం: మండలంలోని గొల్లలపాలెం రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 249 లో సుమారు 69 సెంట్లు ప్రభుత్వ గెడ్డవాగు పోరంబోకు ఉంది. ఆ గెడ్డవాగు పోరంబోకులో అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో గ్రామస్తులు స్థానిక రెవెన్యూ అధికారులకు, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గ్రామస్తుల పిర్యాదుకు స్పందించిన రెవెన్యూ అధికారులు పోలీసుల భద్రతతో ప్రభుత్వ గెడ్డవాగు పోరంబోకులో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకొని జెసిబితో తొలగించారు. ప్రభుత్వ గెడ్డవాగులలో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే వారిపై ల్యాండ్ గ్రాబింగ్ క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐబి. వీరయ్య, వీఆర్వో దేముడుబాబు, రెవిన్యూ సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

మండల స్పెషల్ ఆఫీసర్ రామమణి

విశాలాంధ్ర -సబ్బవరం: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని పొందవచ్చునని మండల స్పెషల్ ఆఫీసర్ కె. రమామణి అన్నారు. మండలంలోని స్వర్ణాంధ్ర స్వచంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని బంగారమ్మ పాలెం గ్రామంలో శనివారం జరిగిన మాన్సూన్ హైజీన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ వేడినీటిని త్రాగా లని,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వేడిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని, చేతులు పరిశుభ్రం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి తడి పొడి చెత్త వేరు వేరుగా ప్రతిరోజు పంచా యతీ చెత్త బండికి అందజేయాలని కోరారు. ఇంటింటికి చెత్త బుట్టలు ఏర్పాటు చేసుకోవాల న్నారు. గ్రామంలోని డ్రైనేజీలు,వాటర్ ట్యాంకుల ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి చైతన్య, పంచాయతీ కార్యదర్శి గుణ లక్ష్మి, సర్పం చ్ దాడి లావణ్య కన్నం నాయుడు,ఆర్డబ్ల్యూ ఎస్ ఎ ఈ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుని పూజించండి పర్యావరణాన్ని కాపాడండి

విశాలాంధ్ర - వి. మాడుగుల భారత నిర్మాణ సేవా ట్రస్ట్ మాడుగుల వారి ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఈరోజు మట్టి వినాయక ప్రతిమను మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తారువ వారి స్వగ్రామం వద్ద భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యులు అందిం చారు. ఎన్నో సంవత్సరాలుగా ఇటు వంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న ట్రస్ట్ సభ్యులను అభినందించారు.

డీఎస్సీలో ప్రతిభ కనబరిచిన అభ్యర్థిని అభినందించిన పిఆర్ టియు

విశాలాంధ్ర -యస్ .రాయవరం :మండలంలో వమ్మవరం గ్రామానికి చెందిన ఎస్.విజయ్‌ను పిఆర్ టియు నాయకులు అభినందించారు. డీఎస్సీలోమూడు విభాగాల్లో స్కూల్ అసిస్టెంట్ ,టీజీటీ ,పిజిటి లో రాష్ట్రస్థాయిలోనే మొదటి ర్యాంకు రావడంతో పిఆర్టియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విశ్వేశ్వరరావు ఘనంగా సన్మానించి అభినందించారు రాష్ట్రస్థాయిలోనే గ్రామీణ ప్రాంతాల్లోని ఇంత ప్రతిభ కనబరిచిన ఎంతో శుభ పరిణామాన్ని అన్నారు. అనంతరము డీఎస్సీలో ప్రతిభ కనబరిచిన విజయకు పిఆర్టియు సభ్యత్వం నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త సత్యనారాయణ పిఆర్ టి యు నాయకులు రమేష్, ప్రకాష్ ,శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర వార్తకు స్పందించిన పంచాయతీరాజ్ అధికారులు

చింతపాక పెదమదిన రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన అధికారులు

బుచ్చయ్యపేట విశాలాంధ్ర: మండలంలో చింతపాక పెదమదిన రోడ్డు నిర్మిస్తున్న నేపథ్యంలో రోడ్డు నిర్మా ణంలో నాణ్యతా ప్రమాణాలుతో పాటు భద్రతా ప్రమా ణాలు పాటించడం లేదని విశాలాంధ్ర దినపత్రికలో వచ్చిన కథనాలు మేరకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు శనివారం రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ డిఈ శ్రీ హరి,జేఈలు ఇంద్రాణి, శ్రీనివా సరావు, మాట్లాడుతూ రోడ్డు కి ఇరువైపులా అవసరమైన బెరములు రెండు మీటర్లు తగ్గకుండా ఉండే విధంగా చేస్తామని అదేవిధంగా ఆక్రమణలు జరిగిన చోట రోడ్డు నిర్మాణం జరిగే విధంగా సహక రించాలని రెవెన్యూ శాఖ అధికారులకు తెలియపరచాలని అదేవిధంగా రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తోపాటు భద్రత ప్రమాణాలు పాటించే విధంగా పనులు చేపట్టాలని కాంట్రాక్టర్కు ఆదేశాలు జారీ చేశారు.

ఉచిత బస్సుతో నష్టపోతున్న ఆటో కార్మికులను ఆదుకోవాలి

విశాలాంధ్ర , అచ్యుతాపురం : రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్ర యాణం ప్రారంభించిన సందర్భంగా నష్టపోతు న్న ఆటో కార్మికులను ఆదుకోవాలని సీఐటీయు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన అచ్యుతాపురం లో ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, మండల కన్వీనర్ కూండ్రపు సోమునా యుడు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకొని స్వయం ఉపాధి పొందుతున్న ఆటో కార్మికులకు ఉచిత బస్సు ప్రయాణం వలన నష్టపోతున్నారని , వాహన మిత్ర ద్వారా సంవత్సరానికి 25 వేలు భృతి ఆటో లైసెన్స్ పొందిన ప్రతి కార్మికుడికి ఇవ్వాలని , ఇన్సూరెన్స్ , ఫైన్ లు వంటివి రద్దు చేయాలన్నారు . డీజిల్ , గ్యా స్ ధరలు తగ్గించాలన్నారు . ఈ కార్యక్రమంలో కొండకర్ల ఆటో స్టాండ్ నాయకులు , అచ్యుతాపురం యువశక్తి , చోడమాంబిక యూనియన్ నాయకులు , మరిడిమాంబ ఆటో యూనియన్ నాయకులు , ఎల్లారమ్మ ఆటో యూనియన్ నాయకులు , జగన్నాపురం ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు •

శ్రీరాంపురంలో జలజీవన్ మిషన్ పనులు ప్రారంభం

విశాలాంధ్ర,పాయకరావుపేట : మండలంలోని శ్రీరాంపు రం గ్రామంలో జల జీవన్ మిషన్ పనులు తిరిగి ప్రారంభిం చారు. శ్రీరాంపురంలో తాగునీటి సమస్య, కాంట్రాక్టర్ల మధ్య సమ న్వయలోపం అనే వార్త విశాలాంధ్రలో ప్రచురిత మైంది. దీని పై స్పందించిన అధికారులు ఇద్దరు కాంట్రాక్టర్లతో చర్చలు జరిపి పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని ఆదేశించా రు. ఈ మేరకు గ్రామంలోని మెరక వీధి, పల్లపు వీధి, గొల్ల వీధిలలో పనులు ప్రారంభించారు. సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి వై. సత్యనారాయణ జరుగుతున్న పనులను పరిశీలించారు. రెండు రోజుల్లో ఇంటింటికి పైప్ లైన్ల ద్వారా తాగునీరు అందిస్తామని ఆర్.డబ్ల్యు.ఎస్. ఏఈ ఫణి వర్మ తెలిపారు.

బుద్ధి మధ్యాం పిల్లలకు ప్రభుత్వసహాయం : ఎమ్మెల్యే సుందరపు

విశాలాంధ్ర, యలమంచిలి: యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ వివరణ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో ఇంతవరకు ఆటిజం (బుద్ధి మాంద్యం) పిల్లలకు ఎటువంటి విద్య , వైద్య సౌకర్యాలు ప్రభుత్వం నుండి కల్పించకపోవ దంతో ఈ విషయమై ఎలమంచిలి శాసనసభ్యు లు సుందరపు విజయ్ కుమార్ అసెంబ్లీ నందు ప్రస్తావించగా అదే అసెంబ్లీ నుండి ఏకగ్రీవంగా మంచి విషయాన్ని సభ దృష్టికి తీసుకు వచ్చినం దుకు శాసనసభ్యుల్ని అభినందిస్తూ.. ఒక ప్రత్యేక అడ్వైజరీ గ్రూపు ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో నిర్ణయం తీసుకోగా ఈరోజు ఆనిర్ణయం ఒక జీవో ఆర్టీ నెంబర్.269,డేట్ 22.08.2025 రూ పంలో వెలువడింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పీఎం నిధుల ద్వారా రాష్ట్రంలో 125 సెంటర్స్ ఏర్పాటు చేసి తగినంత బడ్జెట్ ఇచ్చే విధంగా ఈ జీవో నందు పొందుపరుస్తూ అడ్వైజరీ గ్రూపు కిం ద శాసనసభ్యులు నలుగురు 1) సుందరపు విజ య్ కుమార్, ఎమ్మెల్యే యలమంచిలి, 2) డాక్టర్ పి వి పార్థసారథి ,ఎమెల్యే ఆదోని, 3) వూసపాటి అదితి గజపతి , విజయనగరం, 4) కాకర్ల సురేష్, ఎమ్మెల్యే ఉదయగిరి, మరియు కంచెర్ల శ్రీకాంత్ శాసనమండలి సభ్యులు ఒకరితో ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం అడ్వైజరీ గ్రూపును ఏర్పాటుచేసి వారి సలహాలు, సూచనలు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయటం ఎంతో శుభపరిణామంగా భావిస్తూ రాష్ట్రంలోని ఆటిజం (బుద్ధిమాంద్యం) తో ఇబ్బంది పడుతున్న పిల్లలకు మరియు వారి తల్లిదండ్రులకు ప్రభుత్వం మంచి సదుపాయం కలిగించినందుకు వారి కుటుంబం ఎంతో సం తోషంతో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపే విధం గా ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు.

డీఎస్సీ ఫలితాల్లో సత్తా చాటిన ముగ్గురు యువకులు

విశాలాంధ్ర చీడికాడ డియస్‌సి ఫలితాలులో బైలపూడికి చెందిన ముగ్గురు యువకులు సత్తా చాటారు గ్రామానికి చెందిన గెంజి రవి గాడి అనిల్ కుమార్ 15 వ ర్యాంక్ రొప్పల త్రినా ధ్ 25 ర్యాంకులు సాధించి సోషల్ సబ్జెక్టులో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికయ్యారు అలాగే వరహాపురం గ్రామానికి చెందిన దొడ్డి సత్యనారాయణ ఉమ ఎలమంచిలి ఎర్రయ్య డీఎస్సీ ఫలితాలులో సత్తా చాటారు వీరిని వారి తల్లితండ్రులు సర్పంచ్ జెగంగతల్లి సత్యనారాయణ ఉపస ర్పంచ్ సంతోష్ యం పిటీసి గాడి నగరత్నం నందరపు రమణబాబు తది తరులు అభినందించారు

నేల కొరిగిన ఎర్ర సూరీడు

కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి విప్లవ జోహార్లు

విశాలాంధ్ర - చోడవరం : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) చరిత్ర లో ఓ ధ్రువ తార నేల కొరిగింది. గత రాత్రి స్వర్గస్తుడైన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చోడవరం కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంఘాలు శనివారం జోహార్లు అర్పించారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద కార్మిక కర్షక నేత రెడ్డిపల్లి ఆధ్వర్యంలో అనుబంధ ప్రజా కమ్యూనిస్ట్ మహిళా సంఘాలు ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి మాట్లాడుతూ కామ్రేడ్ సుధాకర్ రెడ్డి కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ కార్యదర్శిగా మూడుసార్లు కొనసాగారన్నారు. నల్లగొండ నుంచి రెండుసార్లు పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికయి, పార్లమెంట్లో బడుగు బలహీన వర్గాలు, కార్మికులు వారి యొక్క హక్కుల గురించి అంశం లేవనెత్తి. 2జి కుంభకోణం బయట పెట్టడంలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. మానవ వనరుల అభివృద్ధి కమిటీ సభ్యుడిగా పనిచేశారని, ఆర్థిక సలహా కమిటీ సభ్యులుగా సేవలందించాలని తెలిపారు. కామ్రేడ్ సుధాకర్ రెడ్డి మన మధ్యన భౌతికంగా లేకపోయినా, ఆయన ఆశయాల్ని సాధించే వరకు పోరాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆబోతుల శ్రీనివాసరావు, జోగా వెంకట్రావు, పుల్లేటి అప్పారావు, కాకి కోటేశ్వరరావు మరియు కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంఘాలు అభిమానులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవ సమితి జిల్లా కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర,అనకాపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గణేష్ ఉత్సవ సమితి జిల్లా నూతన కమిటీని ప్రకటించింది. ఈనెల 11న విజయవాడలో ఎంపీ గోకరాజు గంగ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీని ప్రకటించారు. అందులో భాగంగానే జిల్లా కమిటీలను కూడా ప్రకటించారు. అనకాపల్లి ప్రతినిధిగా రాష్ట్ర కమిటీ సభ్యులుగా విల్లూరి శ్రీనివాసరావు ను ఎన్నుకున్నారు. పట్టణంలో శుక్రవారం జరిగిన విలేక రుల సమావేశంలో విల్లూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గణేష్ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షులుగా బంకుపల్లి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులుగా డి.డి. నాయుడు, ఉపాధ్యక్షులుగా కొణతాల అప్పల రాజు, పంచాడ హరినా థ్, ప్రధాన కార్యదర్శులుగా చదరం బాబురావు, కొణతాల సౌరబ్, కార్యదర్శిగా వెంకట జగన్నాథం, కోశాధికారిగా ఆరిసి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా దాడి వాసు, కమిటీ సభ్యులుగా బొడ్డేడ అప్పారావుతో పాటు మరి కొంతమంది సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు, త్రినాథ్ సూచనలతో కమిటీ సభ్యులు కలెక్టర్, ఎస్పి, జీవీఎంసీ అధికారులు కలిసి వినాయక నవరాత్రి ఉత్సవాలకు తమ శాఖల ద్వారా సహాయ సహకారాలు అందించాలని కోరినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో అన్ని వినాయక విగ్రహాలను ఒకేరోజు నిమజ్జనం చేసేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆదేశాలతో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు కూడా సులభ పద్ధతుల్లోనే ఆన్లైన్ ద్వారా చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ హిందువులంతా ఐక్యంగా వినాయక చవితిని జరుపుకోవాలనే సంకల్పంతో కమిటీ పని చేస్తుందని తెలిపారు. తెలంగాణలో భాగ్యనగరం ఉత్సవ కమిటీ ఏ స్థాయిలో వినాయక నవరాత్రులను ఘనంగా నిర్వహించి అన్ని వినాయక ప్రతిమలు ఒకేసారి నిమజ్జనం చేసేలా కృషి చేస్తున్నారో అదేవిధంగా ఆంధ్రప్రదేశ్లో కూడా వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి అన్ని విగ్రహాలు ఒకేసారి నిమజ్జనం చేసేలా ప్రణాళికలు అర్థం చేస్తున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీరాంపురంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ

విశాలాంధ్ర,పాయకరావుపేట. మండలంలోని శ్రీ రాంపురం గ్రామంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పం చాయతీ కార్యదర్శి వై.సత్యనారాయణ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, అంగన్వాడికార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు

రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఆడారి ఆనంద్ కుమార్ నియామకం

విశాలాంధ్ర, యలమంచిలి: యలమంచిలి విశాఖ డైరీ చైర్మ న్ ఆడారి ఆనంద్ కుమార్ కు భారతీయ జనతా పార్టీ ఆంధ్ర రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమితులైనారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి వి యన్ మాధవ్ ప్రకటించారు,అనకాపల్లి జి ల్లా యలమంచిలి నుండి ఆడారి ఆనంద్ కుమార్ కు నేష నల్ బీజేపీ పార్టీలో కీలక పదవి ఇన్నాళ్లకు వరించినందులకు, ఆనంద్ అనునైలందరు హర్షం వ్యక్తపరచారు, బీజేపీ పూర్తి సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి క్షేత్ర స్థాయిలో పార్టీకి బలం చేకూర్చాలని పార్టీ పెద్దలు భాధ్యతలు అప్పగించారు.

యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కూటమి లక్ష్యం

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో దావిన్సీ స్కూల్‌లో నిర్వహిస్తున్న మెగాజాబ్ మేళా కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మెగా జాబ్ మేళా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,నారా లోకేష్ రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ధ్యేయంతో ఉన్నారు అని తెలిపారు.ప్రతి నియోజ కవర్గంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహించాలని ఆదేశించారు. యువతకకు ఉద్యోగ అవకాశాలు కల్పించి,ఆర్థికంగా ప్రతి విద్యార్థి దృఢంగా నిలబడాలనే ధ్యేయంతో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనేది మా ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు జనపరెడ్డి శ్రీనివాసరావు, మునగపాక మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం,కాళ్ల చంద్రమోహన్,యల్లపు వెంకట భాస్కరరావు,బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు మళ్ల కాశేశ్వరరావు, శరగడం జగ్గారావు,బొడ్డడ అప్పలనాయుడు,కాండ్రేగుల గాంధీ,ఆళ్లవెంకటేశ్వరరావు,సూరిశెట్టి అప్పలనాయుడు, కారుకొండ కాశీ,కొయిలాడ గంగాధర్,సుందరపు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్రంధాలయంలో టంగుటూరి జయంతి

విశాలాంధ్ర, నర్సీపట్నం: ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం జయంతి కార్యక్రమం శాఖా గ్రంథాలయం నర్సీపట్నం నందు గ్రంధాలయధికారిణి పి. దమయంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠకులు రామచంద్రరావు, అప్పలస్వామి టంగుటూరి ప్రకాశం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పి. ప్రభాకర్ మాట్లాడుతు టంగుటూరి. ప్రకాశం బాల్యంలో వారాలబ్బాయిగా గడపడం, ఉపా ధ్యాయుల సహాయంతో మెట్రిక్యులేషన్, న్యాయవాదిగా ఎదగడం, ఒక బారిష్టర్ సహాయంతో ఇంగ్లాండ్ దేశంలో బారిష్టర్ చదువును పూర్తిచేసి, మద్రాస్ హైకోర్టులో న్యాయవాదిగా ఎలా ఏదిగారో క్లుప్తంగా వివరించారు. యువకుడు అర్. సత్తిబాబు మాట్లాడుతు బ్రిటిష్ వారు సైమన్ కమిసన్ వేసి అన్యాయంగా అమలుపరుస్తున్న సమయంలో బ్రిటిష్ వారికీ ఎదు రెల్లి మీకు చేతనైతే నా గుండెలు మీద కాల్చమని తన గుండెను చూపించిన ధైర్యవంతుడు మన టంగుటూరి ప్రకాశం అని కొనియాడారు. అందుకే అతనికి ఆంధ్ర కేసరి అన్న బిరుదు వచ్చిందని వివరిం చాడు.మద్రాసుకు ముఖ్య మంత్రిగా, మరియు ఆంధ్రప్రదేశ్‌కు తొలి ముఖ్యమంత్రిగా పనిచేసారు. ఈయన పేరును ఒంగోలు జిల్లాను ప్రకాశం జిల్లాగ మార్చడం జరిగిందని గ్రంధాలయధికారిణి దమయంతి అన్నారు.

ఆనంద్‌కు యువసేన అభినందన

విశాలాంధ్ర,.యలమంచిలి,: భారతీయ జనతా పార్టీ రా ష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనందకుమార్ను యలమంచిలి ఆనంద్ యువసేన ఆడారి వెంకట్ ఆధ్వ ర్యంలో యువకు లంతా పుష్పగుచ్చాలు ఇచ్చి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో యలమంచిలి పట్టణంలో పలు వార్డులు నుండి యువ కులు దొడ్డి వెంక టేష్, సతీష్, రమేష్, దాడినాయుడు, మల్ల శివ తదితరులు పాల్గొన్నారు.

విజయ్ ప్రకాష్‌ని ప్రశంసించిన సీఎం

విశాలాంధ్ర, పాయకరావుపేట రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు, శ్రీప్రకాష్ విద్యా సంస్థల డైరెక్టర్ సీహెచ్. విజయ్ ప్రకాష్‌ని ప్రశంసించారు. పి-4 కార్యక్రమంలో భాగంగా వజ్రపు వీర లక్ష్మి కుటుంబాన్ని విజయ్ ప్రకాష్ దత్తత తీసుకున్నారు. ఈ మేరకు విజయ్ ప్రకాష్‌ని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

విశాలాంధ్ర అనకాపల్లి కలెక్టరేట్ : మన చుట్టూ ప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగ ఉంచడం మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. ప్రతి నెల మూడో శని వా రం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయం ప్రాం గణంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి ఆధ్వర్యంలో స్వర్ణాం ధ్ర- స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్వచ్ఛందంగా కార్యాలయ ఆవరణలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను, చెత్తను తొలగిస్తూ సిబ్బందికి సందేశం ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల్లో చైతన్యం కల్గించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రతీ నెలా ఒక్కో అంశాన్ని తీసుకోవడం ద్వారా స్వర్ణాం ధ్ర స్వచ్ఛాంధ్ర పై అవగాహన కల్పిస్తున్నమన్నారు అందులో భాగంగా ఈ ఆగష్టు నెల "వర్షా కాలం పరిశుభ్రత" నివాదంతో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసినట్లు ఆమె తెలిపారు. గ్రామాల పరిశుభ్రత, స్వచ్ఛతే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన నివారణా చర్యలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నీటి ద్వారా వచ్చే వ్యాధులు వాటిని నివారించేందుకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. వ్యక్తిగత, ఇంటి పరిశుభ్రత తో పాటు సామాజిక పరిశుభ్రత కూడా చాలా అవసరమని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతీ ఒక్కరి బాధ్యతని చెప్పారు. ఆ దిశగా ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేసి స్వచ్ఛ గ్రామాలను రూపొందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఫాగింగ్ మిషన్లను వినియోగించడంపై ప్రతీ గ్రామ పంచాయితీలో శిక్షణ ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారి సందీప్ ని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు. స్వర్ణంధ్ర- స్వచ్ఛాంధ్ర సాధనకు కలిసికట్టుగా కృషి చేస్తామని అధికారులు మరియు ఉద్యోగులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సందీప్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, కలెక్టర్ కార్యాలయ పరిపాలన, భూ పరిపాలన విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేయాలి

విశాలాంధ్ర, కె కోటపాడు : వరినాట్లు వేసు కున్న రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కావలసిన ఎరువులను సరఫరా చెయ్యాలని స్థానిక మండల ప్రత్యేకాధికారి శ్రీమతి పూర్ణి మ దేవి అన్నా రు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులకు ఆదేశాలిచ్చారు, జిల్లా కలెక్టర్ ఆదే శానుసారం మండలంలో మల్టీ డిసిప్లినరీ టీంను ఏర్పాటు చేశామని, ఈ టీంలో మండల ప్రత్యేకాధికారి, తహసీల్దార్, ఎంపీడీఓ, ఎస్ హెచ్ ఓ (పోలీస్ డిపార్ట్మెంట్), మండల వ్యవసాయా ధికారి ఉంటారని అన్నారు. మండలం లో యూరియా సరఫరా ఎంత అవసరమవుతుందో చూడాలని అన్నారు . అలాగే గ్రామాలలో ఉన్న రైతుసేవ అధికారులు, గ్రామ రెవిన్యూ అధికారులు గ్రా మాలలో ఉన్న పంటల సమాచారం ఇవ్వాలని, దాని ప్రకారం యూరియా సరఫరా జరుగుతుందన్నారు. అలాగే ఎరు వులు షాపుల్లో ఎక్కడైనా ఎంఆర్‌పి రేట్స్ కన్నా అధికంగా విక్రయిస్తే వెంటనే వారి పై చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యకరం లో మండల తహసీల్దార్ భుజంగ రావు, ఎంపీడీఓ సాంబశివరావు, మండల వ్యవ సాయాధికారి సోమ శేఖర్, పంచాయతి సెక్రటరీ శ్రీను, విఏఏ హరీష్ అప్పారావు, పం చాయతీ కార్యద ర్శులు, ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.

ఎరువుల అమ్మకాలు చేపట్టి రైతులను ఆదుకోవాలి

ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు డిమాండ్

విశాలాంధ్ర-మునగపాక: ఎరువులు అమ్మకాలు చేపట్టే రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ప్రాథమిక సహకార సంఘం ఆవరణలో శనివారం రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా రైతులకు సకాలంలో యూరియా అందజేయక పోవడం కూటమి ప్రభుత్వానికి తగదన్నారు. వర్షాలు కురిసి పంటలకు యూరియా అవసరమైన పరిస్థితుల్లో ఎరువులు లేక రైతులు వెనుతిరిగే పరిస్థితి ఉందన్నారు.రైతుల పక్షపాతులమని ఊదరగొట్టే కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో విఫలమైందన్నారు.ఒక్క మండల కేంద్రం మునగపాకలోనే 100 టన్నుల ఎరువులు అవసరం అవుతుందన్నారు. ఈ పరిస్థితుల్లో అరకొరగా యూరియా పంపిణీ చేయడంతో అన్నదాతలు ప్రైవేట్ షాపులను ఆశ్రయించి రూ. 350 నుండి 400 లతో కొనే పరిస్థితి ఉందన్నా రు. ఈ నేపథ్యంలో ఈ నెల 25న మండల తాహశీ ల్దారు,వ్యవసాయ కా ర్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ ఎస్.బ్రహ్మాజీ,రైతులు బొడ్డేడ మునిలి నాగ అప్పారావు,పెంటకోట సాయి,ఆడారి యుగంధర్,వడిశెట్టి రమణ,ఆడారి గోవిందా, దాడి సూరిబాబు,వెలగా సూరప్పారావు, విల్లూరి త్రినాధ,దొడ్డి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర బ్యూరో , అనకాపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఫేజ్-2లో భాగంగా శనివారం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో పోలీసు కార్యాలయంలో వర్షాకాలంలో వరదలు, అంటు వ్యాధుల నివారణ' పై ప్రత్యేక అవగాహన కార్య క్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మా ట్లాడుతూ.వర్షాకాలంలో నీటిని తప్పనిసరిగా మరి గించి లేదా ఫిల్టర్ చేసి మాత్రమే తాగాలని, బయట ఆహారం తీసుకోవడం నివారించుకోవాలని,ఇంటి ప్రాంగణం, పరిసరాల్లో నిల్వ నీరు లేకుండా చూసి దోమల పెంపకాన్ని అరికట్టాలని,చెత్త ,మురుగు నీటి నిల్వలను వెంటనే తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మో హనరావు, డిఎస్పీ బి.మోహనరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ మూ ర్తి, బెండి వెంకటరావు, బాల సూర్య రావు, లక్ష్మీ, సురేష్, రామకృష్ణ ఎస్సైలు ప్రసాద్, మల్లేశ్వర రావు, శిరీష తదితర పోలీసులు పాల్గొన్నారు.

ఆంధ్రకేసరి టంగుటూరి జయంతి...

స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజానాయకుడు, ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనం గా జయంతి వేడుకలు నిర్వహించారు.ఎస్పీ తుహిన్ సిన్హా పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో, తుపాకీకి ఎదురు నిలిచి, చొక్కా విప్పి గుండె చూపుతూ "కాల్చండి" అని సాహసోపే తంగా నిలిచిన మహానుభావుడు టంగుటూరి ప్రకాశం పంతులు తన ధైర్యసాహసాలకు ప్రతీకగా 'ఆంధ్రకేసరి' బిరుదు పొందారని గుర్తుచేశారు.అలాగే ఆయన నిజాయితీ, నైతిక విలువలు, సత్యనిష్ఠతో కూడిన జీవనశైలి నేటి యువతకు, ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజాప్రతినిధులకు మార్గదర్శకమని పేర్కొన్నారు. రాష్ట్ర, దేశ అభ్యున్నతికి ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్పీ అన్నారు.

ఎరువుల దుకాణాలపై వ్యవసాయాధికారుల దాడులు

మీడియా కథనాలకు స్పందన

విశాలాంధ్ర చోడవరం : నకిలీ ఎరువులు, అధిక ధరలు పై సి.పి.ఐ, అనుబంధ ప్రజా సంఘాలు, మీడియా కథనాలు మేరకు ఎట్టికేలకు వ్యవసాయాధికారులు స్పందించి డీలర్లపై దాడులకు తెగబడ్డారు. మండలం లోని గవర వరంలో గల సాయిచంద్ర ఫెర్టిలైజర్స్ సాంబమూర్తి మెడికల్స్ అండ్ జనరల్ దుకాణాలపై చోడవరం ఏ.డి. ఏ రవీంద్రనాథ్ సిబ్బందితో శనివా రం దాడి చేశారు. ఎరువులు దుకాణాలను ద్వారా తనిఖీ చేసిన అధికారులు రికార్డులు, గోదాముల్లో నిల్వ లు పరిశీలించారు. ఎరువుల ధరలు ఏ విధంగా అమ్ము తున్నారు అనేది రైతులను అడిగి తెలుసుకున్నారు. గవరవరం లో ఎరువులు దుకాణాల్లో జరిపిన తమ తనిఖీల్లో ఎరువుల అనధికారిక నిల్వలు ధరల వత్యాసాలు లేవని ఏడీఏ రవీంద్రనాథ్ మీడి యాకు తెలియజేశారు. ఈనెల 21న జరిపిన విజిలెన్స్ దాడులను వ్యవసా య ఉన్నతాధికారి దుకాణదారులకు ఉప్పందించడంతో అక్రమార్కులు ముందే సర్దుకున్నారు. ఖరీఫ్ సీజన్లో ఎరువులు దొరక్క రైతాం గం ఇబ్బంది పడుతున్నారని ఏపీ రైతు సంఘం రైతుకూలీ సంఘాలు ఆందోళన చెందుతున్నాయి. అన్నదాతల అవసరాలను ఆసరాగా చేసుకున్న అక్రమా ర్కులు నకిలీ ఎరువులను నాణ్యమైన కంపెనీల పేరుతో డమ్మీ గోనెసంచుల్లో నింపి అధిక ధరలకు అమ్ముతున్న ఎరువుల డీలర్లు గుట్టు రట్టవ్వడంతో వ్యవసాయ ఉన్నతాధికారి ఒకరు విజిలెన్స్ దాడులపై ఉప్పందిస్తున్నట్లు వినియోగదారుల వినికిడి . మీ డియాను ప్రజాసంఘాలను ఊటంకించేందుకు ఉత్తుత్తి దాడులతో సరిపెడుతున్నారనేది బహిరంగ రహస్యం. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎరువుల అనధికారిక నిల్వలు, అధిక ధరల పై వ్యవసాయాధికారులు మండలం లోని ప్రతి దుకాణం పై నిఘా ఉంచాల్సిందిగా ఏపీ రైతు సంఘం డిమాండ్ చేస్తోంది. రైతాంగానికి అవసరమైన ఎరువులు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతికి నివాళి ఏఐటీయూసీ

యలమంచిలి, న్యూస్ : పట్నంలోని మున్సిపల్ శానిటేషన్ గ్యారేజ్ వద్ద మున్సిపల్ కార్మికులు మాజీ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు కీర్తిశేషులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు మాట్లాడుతూ దేశంలో ఉన్నటువంటి కార్మికులు ఉద్యోగులు పేదల పక్షాన పోరాడి అనేక పోరాటాల్లో ముందు బాగానే ఉండి జాతీయ సిపిఐ ప్రధాన కార్య దర్శిగా ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా నల్గొం డకు రెండు సార్లు పార్లమెంటు సభ్యులుగా పనిచేసి పార్లమెంట్లో పేదలు కార్మికుల పక్షాన పోరాడినటువంటి సురవరం సుధాకర్ రెడ్డి అకాల మరణం దేశవ్యాప్త వామపక్ష ఉద్యమాలకు తీవ్ర దిగ్భ్రాంతి గురి చేసిందని అన్నారు. ఆయన చూపిన పోరాట బాటను ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవడమే ఆయనకి ఘనమైన నివాళులర్పించినట్టు అవుతుందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి ఉద్యములను ప్రతి ప్రాంతంలో కూడా ఆయన పాల్గొనడంతో ఆయన కీలక భూమిక వహించారని ప్రధానంగా జాతీయస్థాయి సిపిఐ ప్రధాన కార్య దర్శిగా తెలుగువారు చంద్ర రాజేశ్వర తర్వాత సుర వరం సుధాకర్ రెడ్డి మాత్రమే పనిచే సారని అన్నా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ యూనియ న్ నాయకులు వై నూకరాజు, సిహెచ్ వెంకట రమణ, డి మహేష్, ఎం నాగరాజు, వై దుర్గారావు, సిహెచ్ శ్రీనివాస్ వర్మ, ఎండి జిలాని పాల్గొన్నారు